

క్లుప్తంగా

అదనపు కలెక్టర్‌ను కలిసిన నాయకులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న శేఖర్‌రావు

ఖమ్మం సహకారనగర్: జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించగా పీఆర్‌టీయూ నాయకులు గురువారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్‌రావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది వాయిదా పడిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని సెప్టెంబర్ 5న జరగనున్న కార్యక్రమంతో నిర్వహించాలని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. నాయకులు రంగారావు, లింగం సతీష్, హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమ అధికారికి శుభాకాంక్షలు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న జేఐహెచ్ బృందం

ఖమ్మం మయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్‌ను తెలంగాణ జిల్లా మైనార్టీస్ అసోసియేషన్‌కలెక్టరేట్‌లో గురువారం కలసి శుభాకాంక్షలు తెలిపింది. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ హసన్, సయ్యద్ జిలాని, ప్రెసిడెంట్ ఎస్‌కె.అక్బర్ పాషా, ట్రెజరర్ రహీం, వైస్ ప్రెసిడెంట్ అస్లాం ఖాన్, యాకూబ్ పాషా, సాధిక్, సైదులు, రెహమాన్ పాషా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో..

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్‌ను జమాతే ఇస్లామీ హింద్ బృందం కలిసి శుభాకాంక్షలు తెలిపింది. జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా , ఉపాధ్యక్షులు అబ్దుల్ సమీ, మీడియా సెక్రటరీ అబ్దుల్ మలిక్, మొహమ్మద్ ముజీబ్, ఏజాస్ పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళి..



నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: బషీర్‌బాగ్ విద్యుత్‌పోరాట అమరవీరులకు గురువారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి శ్రీను, నాయకులు పద్మనాభుల సుధాకర్, నెర్సుల వెంకటేష్, బొడ్డు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, పిడియాల రామారావు, కన్నయ్య, శంకర్, రేపాకుల భద్రం, గోపాలకృష్ణ, బ్రహ్మం ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కూలీ
వినోద	కొత్త లోక, మహావతార్ నర్సింహా
సాయిరాం	బ్రహ్మాండ
ఆదిత్య	సుందరకాండ, త్రిబాణధారి బార్బరిక్
శ్రీనివాస	వార్ 2

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	44	బచ్చలికూర	4
వంకాయ	36		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	38	చుక్కకూర	3
బోడ కాకర	150		20
బీర	40	తోటకూర	4
దొండ	50		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	56		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		25
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	40		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

వక్రతుండాయ ధీమహి..

విఘ్నాలు తొలగించే వినాయక నవరాత్రి వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మండపాల్లో వివిధ ఆకృతిలో ఉన్న గణనాథుడ్ని ప్రతిష్ఠించారు. పత్రి, పూలు, పండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల్లో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజించారు. – సాక్షి నెట్‌వర్క్

వైభవంగా వినాయక చవితి
- గణేష్ నవరాత్రులు ప్రారంభం
- మండపాల్లో కొలువుదీరి పూజలందుకున్న గణనాథుడు



ఖమ్మంగాంధీచౌక్: రాపర్తినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి పూజలు



లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



తిరుమలాయపాలెంలో..



ఖమ్మంఅర్బన్: బాల గణపతి మండపంలో..



రఘునాథపాలెం: వీవీ పాలెంలో..




కామేపల్లిలో..



ఖమ్మం లీగల్: సీఎల్ టవర్స్‌లో..



ప్రకాశ్‌నగర్‌లో మండపం వద్ద చిన్నారుల సందడి



కస్బా బజార్‌లో..



రంగనాయకుల గుట్టలో...



రమణగుట్ట రోడ్డులో..



రేవతి సెంటర్‌లో..



త్రీటౌన్ ట్రంక్ రోడ్డులో..

నృసింహుని చిత్రపటంతో గిరిప్రదక్షిణ

ఖమ్మంగాంధీచౌక్: ప్రతీ నెల స్వాతి నక్షత్రంలో ఖమ్మం నగరంలో స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ మూర్తులతో నిర్వహించే గిరి ప్రదక్షిణను వర్షం కారణంగా గురువారం ఆగమ శాస్త్రాన్ని అనుసరించి పండితుల సూచనల మేరకు ఉత్సవ విగ్రహాలతో గాకుండా చిత్రపటాలతో నిర్వహించారు. ప్రదక్షిణ అనంతం భక్తుల కోలాహలం మధ్య గుట్టపై ఆలయం పక్కన ప్రత్యేకంగా ఉన్న రాతి కొండపై నక్షత్ర జ్యోతి(దివ్యజ్యోతి)ని పండితులు వెలిగించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్ రావు, పండితులు, అర్చకులు, నగరానికి చెందిన ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

కాంగ్రెస్‌లో చేరిక

నేలకొండపల్లి: మండలంలోని రాయగూడెంలో పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో గురువారం చేరారు. మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సమక్షంలో నంబూరి రామారావు ఆధ్వర్యంలో వీరికి కండువా కప్పి ఆహ్వానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, నంబూరి రామారావు, కోసూరి సత్యనారాయణ, లక్ష్మినారాయణ, బోయిన కృష్ణయ్య, నంబూరి నరేందర్, లక్క తిరపయ్య, బ్రహ్మం, సురేష్, సారథి, రాంబాబు ప్రేమ్ పాల్గొన్నారు.

స్థూపావిష్కరణ



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్: మండలంలోని కాచిరాజుగూడెం గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు అమరజీవి పొన్నం కాశేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కాశేశ్వరరావు మొదటి వర్ధంతి సందర్భంగా కాచిరాజు గూడెం గ్రామంలో ఆయన స్మారక స్థూపాన్ని బుధవారం ఆవిష్కరించారు. పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, నాయకులు పొన్నం వెంకటరమణ, నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, నందిగామ కృష్ణ, సంగయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, చింతల రమేష్, తిరుమలయ్య, వేలాద్రి, పొన్నం భాస్కరరావు, ఏలూరు నాగేశ్వరరావు, షేక్ సైదులు, చాంద్ పాషా, కార్తీక్, మురళి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఖమ్మం మయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పసుమర్తి సీత చందర్‌రావు ఆధ్వర్యంలో నగరానికి చెందిన కేసా సత్యం వాణిల కుమారుడు, కూతుళ్ల సహకారంతో జిల్లాలోని పది మంది పేద మెరిట్ ఆర్యవైశ్య విద్యార్థులకు గురువారం ఖమ్మంలో ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నగర అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ల రాధాకృష్ణమూర్తి అర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు విన్నమూరి వెంకట సుబ్బారావు, రాయపూడి బలరామమూర్తి, నగర ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్, మీడియా కమిటీ చైర్మన్ కొత్తూరు రమేష్, వెంకటేశ్వరరావు, మోహన్‌దాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాశెట్టి వరప్రసాద్, కోశాధికారి రాయపూడి జయరాం, ఉపాధ్యక్షులు వెంకట గురునాథం, భద్రయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కామేపల్లి: వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన గురువారం మండలంలో చోటుచేసుకున్నాయి. రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామానికి చెందిన రవి బైక్‌పై తాళ్ల గూడెం వైపు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో రవికి తీవ్రగాయాలైనవి. అదే విధంగా తాళ్లగూడెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ లింగం ప్రమీల కామేపల్లి క్రాస్ రోడ్డు నుంచి తాళ్లగూడెంకు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి బైక్ వేగంగా వచ్చి ఢీకొన్నగా ప్రమీలకు తీవ్రగాయలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించారు.

నిధుల ఉత్తర్వులు విడుదల చేయాలి

ఖమ్మం మయూరిసెంటర్ (ఖమ్మం మామిళ్లగూడెం): నగరంలోని 9వ డివిజన్ లో ఉన్న మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ అభివృద్ధికి కేటాయించిన ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.50 లక్షలు మంజూరు ఉత్తర్వులను విడుదల చేయాలని కోరుతూ గురువారం కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టిని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీతో పాటు సంఘ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సంఘ సీనియర్ నాయకులు పసుపులేటి దేవేందర్, శీలంశెట్టి వీరభద్రం, చామకురి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రఘునాథపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో కల్యాణలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు మాట్లాడుతూ.. పేద ఆడబిడ్డల వివాహాలకు తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందన్నారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వాంకడో దీపక్, బాలు, లాలు, నగేష్, తారక్ తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేస్తున్నాం..

- ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కాగా అమలు చేస్తున్నామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం పాతలింగాలలోని కేజీబీవీ పాఠశాలలో రూ.58 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పండితాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తోందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే అన్ని హామీలు నెరవేరుస్తామన్నారు. గత ప్రభుత్వం ఒక్క ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. అనంతరం కామేపల్లి రైతు వేదికలో మండల స్థాయి అధికారులు, జీపీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు స్థానికంగా ఉండాలని, సమయపాలన పాటించాలన్నారు. సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు చేపట్టి సకాలంలో పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, అనురాధ, ఇట్టా శ్రీను, మాలోత్ సరిరాంనాయక్, బావ్‌సింగ్, మేకపోతుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

రఘునాథపాలెం: పంచాయతీ ఎన్నికల కోసం వార్డుల వారీగా ఓటర్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను గురువారం మండలంలోని 37 పంచాయతీల నోటీస్ బోర్డుల్లో ప్రదర్శించినట్టు మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని 308 వార్డు సభ్యులకుగాను సిద్ధం చేసిన ఓటర్ల జాబితాను ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలతో పాటు ఎంపీడీవో కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచినట్టు వివరించారు. ఓటర్ల జాబితాపై ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేయాలనుకుంటే శుక్రవారం లోపు సమర్పించవచ్చన్నారు. అభ్యంతరాల పరిష్కారానికి అనంతరం ఈ నెల 2న తుది జాబితాను విడుదల చేయనున్నట్టు స్పష్టం చేశారు.

నేలకొండపల్లి: మండలంలోని 32 పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. కాగా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే శుక్రవారం తెలియజేయవచ్చని అధికారులు తెలిపారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ సీహెచ్.శివ పర్యవేక్షించారు.



రఘునాథపాలెంలో..



నేలకొండపల్లిలో..

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



మున్నేరు పొంతాన్ని పరిశీలిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం మయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు కోరారు. ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ముందుగా ప్రకాశ్‌నగర్ ప్రాంతంలోని మున్నేరు వంతెన వద్దకు చేరుకుని నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. అనంతరం కలవడి ప్రాంతంలోని ప్రవాహ పరిస్థితులను పరిశీలించి స్థానిక ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన ప్రజలకు సహాయం అందించడమే కాకుండా, రక్షణ చర్యల్లో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లిక అంజయ్య, నల్లగట్టు ప్రవీణ్‌కుమార్, సుదర్శన్ మిశ్రా, దార్ల శంకర్, వేముల వెంకట్, రమా పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే నెరవేరుతున్న సొంతింటి కల

నేలకొండపల్లి: కాంగ్రెస్ హయాంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలంలోని మండ్రాజుపల్లిలో డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హాయంలో ఒక్క ఇంటిని కూడ ఇవ్వలేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, వెంకన్న, అప్పారావు, కడియాల నరేష్, కన్నయ్య, వజ్జా శ్రీనివాస్, తుమ్మా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

విస్తారంగా వర్షం..

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు, రోడ్లు
- నీట మునిగిన పొలాలు



41వ డివిజన్‌లో రోడ్డుపై కూలిన చెట్టు కొమ్మలను తొలగిస్తున్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్/రఘునాథపాలెం: రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి ఖమ్మం నగరంతో పాటు రఘునాథపాలెం మండలంలోని లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయ్యాయి. రాపర్తినగర్ బ్రిడ్జి వద్ద డ్రెయినేజీలో నీరు పోయే పరిస్థితి లేక నీరు పొటెత్తి బైపాస్ పైకి చేరాయి. టీవీఎస్ షోరూం సమీపంలో బైపాస్‌పై నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ జేసీబీలతో డ్రెయినేజీ శుభ్రం చేయించారు. ఐటీ హబ్ వద్ద డ్రెయినేజీ పొంగి అటు ఐటీ హబ్ లోకి, ఇటు రోడ్డుపైకి నీరు చేరింది. డ్రెయినేజీలో నీరు పోకుండా కవిరాజ్‌నగర్ రోడ్డు నెంబర్ 7, 9లోకి చేరింది. దీంతో నీరంతా రోడ్డుపైకి చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఖానాపురం అలుగు వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. రఘునాథపాలెం మండలంలోని బుగ్గవాగు పొంగి ప్రవహిస్తుండడంతో గురువారం వీఆర్.బంజర–పాపటపల్లి (డోర్నకల్ రోడ్డు)పై రాకపోకలు నిలిచిపోయాయి. చింతగుర్తిలో వాగులు పొంగిపొర్లాయి.

డ్రెయినేజీలను శుభ్రం చేయించండి..

వర్షాలతో డ్రెయినేజీలు పొంగిపొర్లకుండా వెంటనే పేరుకపోయిన చెత్తను తొలగించాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య శానిటేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ నగరంలోని బైపాస్ రోడ్డు, రాపర్తినగర్ బ్రిడ్జి వద్ద డ్రెయినేజీని పరిశీలించారు. అవసరమైతే అదనంగా కార్మికులను ఏర్పాటు చేసుకొని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



పాపటపల్లి- వీఆర్ బంజర మధ్య పొంగి ప్రవహిస్తున్న బుగ్గవాగు



అధికారులకు సూచినలిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య



ఉధృతంగా ప్రవహిస్తున్న ఖానాపూరం అలుగు వాగు

తెగిన రాళ్ల బంధం.. నిలిచిన రాకపోకలు.

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారం -వల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు వరదకు కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చెరువు మత్తిడిని తిలకించేందుకు వివిధ ప్రాంతాల ప్రజలు తిలికిస్తున్నారు. వాగు దాటకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండలంలోని పలు చెరువులు అలుగులు పోస్తున్నాయి. పంట పొలాలు నీట మునిగాయి.



నేలకొండపల్లి: రోడ్డుపై ప్రవహిస్తున్న రాళ్లబంధం వాగు



నీట మునిగిన వరి పొలాలు